**B**

Total No. of Questions - 16

Total No. of Printed Pages - 4

Regd. No. | | | | | | | | | | |

## Part - II

## TELUGU, Paper - II

## (Second Language)

*Time : 3 Hours* *Max. Marks : 100*

సూచనలు : 1) ప్రశ్న పత్రం ప్రకారం వరుస క్రమంలో సమాధానాలు రాయాలి.

2) ఒక్క మార్కు ప్రశ్నల జవాబులను కేటాయించిన ప్రశ్న క్రింద వరుస క్రమంలో రాయాలి.

క్రింది పద్యాలలో ఏదైనా ఒక పద్యానికి ప్రతిపదార్థము తాత్పర్యాలను రాయండి. 1 × 8 = 8

1) అది సభయే ప్రియం బెసఁగ నార్యులు నిల్వరయేని? నార్యులే
మదిఁ దలఁపంగ వారలు సముంచిత ధర్మము వల్కరేని?న
ట్టిదియును ధర్మువే తగ ఘటించిన నిక్కము లేదయేనిఁ? దాఁ
బదిలపునిక్కమే యొకనెపంబిడు చొప్పగునేని భూవరా!

2) మీ ఉల్లాసము దేహదార్ఢ్యము సదా మీ ఆత్మ శక్త్యాదులున్
శ్రేయోవృద్ధులుగోరి యాశ్వినులు దారేయింబవల్ గావఁగా
నేయేరోగములున్న నేమి వినుడీరెక్కాల మీయుర్విలో
నాయుర్వేదము నాదరించి కనుడీ యారోగ్యమాయుష్యముల్

II. క్రింది వానిలో ఒక ప్రశ్నకు 20 పంక్తులలో సమాధానం రాయండి. 1 × 6 = 6

1) రైతును రైతురాజు అని లేదా అన్నదాత అని కవి అభివర్ణించడాన్ని సొంత మాటల్లో వివరించండి.

2) బెజ్జమహాదేవి పరమశివుణ్ని కుమారునిగా భావించి పెంచిన విధానాన్ని పరిశీలించండి.

III. క్రింది వానిలో ఒక ప్రశ్నకు 20 పంక్తులలో సమాధానం రాయండి. 1 × 6 = 6

1) 'తెలంగాణ భాష అర్థవంతమైన భాష' చర్చించండి.

2) హరిజనోద్యమం కోసం అరిగె రామస్వామి చేసిన కృషిని తెలుపండి.

1) 'స్వాతంత్ర్య వాహిని' నాటికలోని పాత్రల స్వభావాన్ని రాయండి.

2) వ్యవసాయం ప్రాధాన్యతను గురించి రచయిత అభిప్రాయంను తెల్పండి.

3) అగ్గిరావు పాత్రను పరిచయం చేయండి.

4) 'దుష్ట పంచాయతి' నాటిక ఇతివృత్తాన్ని వివరించండి.

V. క్రింది వానిలో ఏవైనా రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. $2 \times 3 = 6$

1) నీటిలో జారవిడిచిన బతుకమ్మల్లా కన్పిస్తాయి.

2) కులాలన్ని మంచివే మనిషి మంచివాడైతే.

3) సూర్యుడు నుదయించె నంబరమున

4) తల్లి పాములనేల ధరియింపనిచ్చు.

VI. క్రింది వానిలో ఏవైనా రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. $2 \times 3 = 6$

1) ఈ ఊరు వైకుంఠం కంటే గొప్పది.

2) ఈ ఇంట్లో అంతాపెత్తనం చెలాయించే వారేనే.

3) ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే వున్నది.

4) మరి కట్టకుంటె వారెలా కాలక్షేపం చేస్తారయా!

VII. క్రింది వానిలో ఏవైనా రెండింటికి సంగ్రహ సమాధానములు రాయండి. $2 \times 2 = 4$

1) మనిషి మంచివాడైతే కలిగే ప్రయోజనాలేమిటి?

2) వ్యవసాయం వల్ల జగతికి మేలు ఎలా జరుగుతుంది?

3) హరిజనుల దీనస్థితిని వివరించండి.

4) చేటుకాలం దాపురించినపుడు మనస్సు ఎలా వుంటుంది?

VIII. క్రింది వానిలో ఏవైనా రెండింటికి సంగ్రహ సమాధానాలు రాయండి. $2 \times 2 = 4$

1) వృక్షముల విశిష్టతలను రచయిత ఏమని తెలిపాడు.

2) జాతీయోద్యమంలో కల్పనాదత్ పోరాటం తెలుపండి.

3) మానవత అంటే ఏమిటి?

4) మానవులకు భాష వల్ల కలిగిన మేలు ఏమిటి?

ప్రశ్నలలో ఆరింటికి ఒక వాక్యంలో సమాధానం రాయండి. 6 × 1 = 6

1) తిక్కన ఎవరి ఆస్థాన కవి?

2) ఉదకము అనగా ఏమిటి?

3) ఆంధ్రుల సాంఘిక చరిత్ర ఎవరి రచన?

4) 'తొక్కుడు బండ' కావ్యం ఎవరిది?

5) జనం రైతును ఎందుకోసం తలచుకొంటారు?

6) కవి ఏ భూతం కూలాలని ఆశిస్తున్నాడు?

7) నగరంలో పూరిగుడిసెలు ఏ విధంగా కన్పిస్తాయి?

8) రైతు హలముతో ఏంచేస్తాడు?

X. క్రింది ప్రశ్నలలో ఆరింటికి ఒక వాక్యంలో సమాధానం రాయండి. 6 × 1

1) 'భారత ప్లేటో' అని ఎవరికి పేరు?

2) పుంటికూర అంటే ఏమిటి?

3) లక్నో రెసిడెన్సీపై దాడికి పాల్పడింది ఎవరు?

4) భాష ఏ సంస్కృతికి వచోరూపం?

5) చరిత్రలో 1945 సం॥న ఏం జరిగింది?

6) సినారె తన కలాన్ని దేనికి అంకితం చేశాడు?

7) రామస్వామి ఆధ్యాత్మిక గురువు ఎవరు?

8) 'విప్లవమాత' ఎవరు?

XI. క్రింది వానిలో ఒకదానికి లక్షణాలు తెలిపి, ఉదాహరణతో సమన్వయించండి. 1 × 6

1) చంపకమాల 2) ఆటవెలది 3) మత్తేభం

XII. క్రింది ప్రశ్నలలో ఆరింటికి ఒక వాక్యంలో సమాధానం రాయండి. 6 × 1

1) ఛందస్సు అనగా నేమి?

2) ప్రాస అనగా నేమి?

3) ఒక మాత్రకాలంలో పలుక బడేది ఏది?

4) 'ఉత్పలమాల' పద్యంలో ఎన్నవ అక్షరం యతిస్థానం?

5) శార్దూల పద్యంలోని గణాలు ఏవి?

6) సీస పద్యానికి అనుబంధంగా ఏ పద్యాలు రావాలి?

7) కంద పద్యంలో బేసి గణంగా ఏ గణం రాకూడదు?

8) సీస పద్యంలో మొత్తం ఎన్ని పాదాలు ఉంటాయి?

1) వృత్త్యనుప్రాస అలంకారము 2) అతిశయోక్తి అలంకారము 3) అర్థాంతరన్యాసాలంకారము

**XIV.** క్రింది ప్రశ్నలలో ఆరింటికి ఒక వాక్యంలో సమాధానం రాయండి. **6 × 1 = 6**

1) 'ఉపమానం' అనగా నేమి?
2) 'స్వభావోక్తి' అలంకారానికి ఉదాహరణ రాయుము.
3) 'లేమా! ధనుజుల గెలువగ లేమా!' లోని అలంకారం ఏది?
4) 'కమలాక్షు నర్చించు కరములు కరములు' ఏ అలంకారము?
5) యమకం అనగా నేమి?
6) 'ఉత్ప్రేక్ష' అనగా నేమి?
7) 'అర్థాలంకారము' అనగా నేమి?
8) 'ఉపమేయం' అనగా నేమి?

**XV.** ఈ క్రింది విషయాన్ని 1/3 వంతు సంక్షిప్తీకరించండి. **1 × 6 = 6**

చరిత్రలో ప్రజల తిరుగుబాట్లను క్రూరంగా అణచడానికి ప్రయత్నించిన లూయీలూ, జార్లూ, ఫాసిస్టు హిట్లర్, సామ్రాజ్యవాదులైన ఆంగ్లేయులు వీళ్లంతా నరభోక్తలే. మానవత్వాన్ని నంజుకు తినే నరరూప రాక్షసులే. అయితే ఒక బంతిని ఎంత బలంతో నేలకేసి కొడితే అంత ఉవ్వెత్తున పైకి లేస్తుంది. ఉద్యమాల స్వభావం కూడా అలాంటిదే. 'అనగనగా ఒక రాజు' అన్న కథ మనకు ఆ వైనాన్ని వినిపిస్తుంది. ఒక రాజున్నాడు. పచ్చదనమంటే ఆ రాజుకు పరమ అసహ్యం. నవ్వుతున్న చిగుళ్ళను పెరికించాడు. చెట్లను నిషేధించాడు. రాజ్యాన్ని బీడుగా మార్చి హాయిగా నిద్రపోయాడు. తెల్లవారింది. గవాక్షం నుంచి పచ్చని చెట్టు తిరిగి పకపక నవ్వింది. రాజు కళ్ళు నిప్పులు కురిశాయి. బుసలు కొట్టాడు. పచ్చదనం గుండెల మీద బాకులతో పొడిచాడు. ఆ పచ్చని చెట్టు సహనానికి పరాకాష్ఠ అయింది. పచ్చదనం ఎఱుపుగా మారింది.

**XVI.** అ) క్రింద పేర్కొన్న పదాల ఆధారంగా ఆదాయ పత్రం జారీ కొరకు విజ్ఞాపన చేయడానికి వెళ్ళినపుడు అధికారితో సంభాషణ రాయుము. **1 × 5 = 5**

(ఆదాయ పత్రం – దరఖాస్తు – జతపరుచు – తహశీల్దార్ – ఉపకారవేతనం)

ఆ) క్రింది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానాలు రాయండి. **5 × 1 = 5**

1) 'శ్రీజ మంచి తెలివి గల పిల్ల' వాక్యంలోని విశేషణం ఏమిటి?
2) 'క్రియ' అనగానేమి?
3) 'అతడు శ్రీరాముడు' లో సర్వనామము ఏది?
4) 'ఎప్పుడు' అనునది ఏ భాషాభాగం?
5) 'అవ్యయం' అనగానేమి?